క్లుప్తంగా

అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేస్తాం

మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న కొండా విశ్వేశ్వరరెడ్డి

మొయినాబాద్: రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి పాలనను అంతం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం మొయినాబాద్‌లో అజీజ్‌నగర్‌కు చెందిన ఇతర పార్టీల నుంచి 50 మంది యువకులు బీజేపీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని బీజేపీని గెలిపించేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జి మాధవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

కరాటే మాస్టర్ మల్లేశ్ యాదవ్ మృతి



మల్లేశ్ యాదవ్ (ఫైల్)

షాద్‌నగర్ రూరల్: పట్టణంలోని విజయ్‌నగర్ కాలనీకి చెందిన కరాటే మాస్టర్ మల్లేశ్ యాదవ్ శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 1987లో షాద్‌నగర్ పట్టణంలో యాదవ బూడోఖాన్ కరాటే క్లబ్‌ను ఏర్పాటు చేశారు. రామకృష్ణ థియేటర్ ఆవరణలో వేలాది మంది యువతకు, విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చారు. మల్లేశ్ యాదవ్ భౌతికకాయాన్ని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మహేందర్‌రెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహా మండలి సభ్యుడు చంద్రశేఖర్‌గౌడ్, తదితరులు నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

342 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్

ఇబ్రహీంపట్నం: పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఆదివారం 342 మంది వేసినట్లు ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు. శేరిగూడలోని శ్రీ ఇందు కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఇతర పోలింగ్ సిబ్బంది 257 మంది, ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో పోలీస్ శాఖకు చెందిన 85 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఉపయోగించుకున్నట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేసేందుకు సోమవారం కూడా అవకాశం ఉందని ఆర్వో తెలిపారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణానికి చెందిన పలువురు వడ్డెరసంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు, మానయ్యల ఆధ్వర్యంలో స్థానిక వడ్డెరసంఘం నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు శివలింగం, ఖాదర్‌ఖాద్రి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఓటుహక్కు వినియోగం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల విధుల్లో పాల్గొనున్న పోలీసులు, ఇతర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ఆర్డీఓ కార్యాలయం, శివరాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో ఆదివారం పెద్దఎత్తున ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ పోలింగ్ బూత్‌లలో మొత్తం 424 మంది తమ ఓటుహక్కును వినియోగించున్నట్లు రిటర్నింగ్ అధికారి మల్లయ్య పేర్కొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌తో పాటు శివరాంపల్లి పాఠశాలలో పోలింగ్‌బూత్ మరో రెండ్రోజుల పాటు కొనసాగుతుందన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనున్న ఉద్యోగులు ఈ పోలింగ్‌బూత్‌లలో ముందస్తుగా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 1484 మంది ఉద్యోగులు ఆదివారం సాయంత్రం వరకు తమ ఓటుహక్కును వినియోగించున్నట్లు వివరించారు. ఎన్నికల విధుల్లో ఉన్న వారు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. లిస్టులో తమ పేర్లను సరి చూసుకుని ఓటుహక్కును పొందాలన్నారు. ఆర్డీఓ కార్యాలయంతో పాటు శివరాంపల్లి పాఠశాలలో మరో రెండ్రోజుల పాటు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, అధికారులంతా అందుబాటులో ఉంటారన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



షాబాద్: ముద్దెంగూడలో మాట్లాడుతున్న పామెన భీంభరత్



మద్దూరు తండాలో ఓటు అభ్యర్థిస్తున్న మధుసూదన్‌రెడ్డి

- రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తోంది
- గ్యారెంటీగా ఆరు పథకాలు అమలు
- చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్
- పలుగ్రామాల్లో ఇంటింటి ప్రచారం

షాబాద్: చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ పేర్కొన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని సంకెపల్లిగూడ, ముద్దెంగూడ గ్రామాల్లో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్ రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్యల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. రైతులకు మొట్టమొదటిసారిగా ఉచిత కరెంట్‌ను అందించిన ఘనత తమ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులతోనే సాగునీటి కష్టాలు తీరాయన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు రెండుసార్లు అధికారం ఇచ్చినప్పటికీ ×ఎక్కడ వేసిన గొంగడి అకడే₹ అన్న చందంగా ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ రైతాంగాన్ని, నిరుద్యోగులను, కార్మికులను మోసం చేసిందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు అశ్వని, పెంటారెడ్డి, రవీందర్, రాహుల్‌గుప్తా, చెన్నయ్య, యాదయ్య, శ్రీరాంరెడ్డి చంద్రయ్య, రవికుమార్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, జయమ్మ వెంకట్‌రెడ్డి, మల్లేశ్, అక్తర్‌పాషా, రషీద్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుంట్ల పాలన నుంచి విముక్తి కల్పించండి..

కల్వకుంట్ల పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించాలని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మద్దూరు, షాబాద్ గ్రామాల్లో పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్యలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తోందని, దీన్ని అంతం చేయాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. పేదలు, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ఎల్లవేళల కృషి చేస్తోందన్నారు. సర్పంచ్ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కాగా అమలు చేస్తామని చిలుకూరు మాజీ సర్పంచ్, కిసాన్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పురాణం వీరభద్రస్వామి అన్నారు. చిలుకూరులో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ యాభై ఏళ్లలో ఏం చేసిందని బీఆర్‌ఎస్ నేతలు ప్రశ్నించడం విడ్డురంగా ఉందన్నారు. గ్రామాల్లో ఇప్పటికీ కాంగ్రెస్ చేసిన అభివృద్ధే ఉందన్నారు. చిలుకూరు, అనుబంధ గ్రామాలైన అప్పోజీగూడ, శివానంగర్, ఇంద్రారెడ్డినగర్ కాలనీ, దేవల్ వెంకటాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. మాజీ ఎంపీటీసీ కాంతారావు, ఉపసర్పంచ్ సుధాకర్‌రెడ్డి, జొన్నాడ రాజు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



మొయినాబాద్‌రూరల్: రోడ్ షోలో అభివాదం చేస్తున్న కాలె యాదయ్య



షాబాద్: ఎన్నికల ప్రచారంలో మతీన్, మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్

రోడ్ షోలో ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపిస్తాయని మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఏంఎ మతీన్, షాబాద్ మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం షాబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరన్నారు. రైతుల కష్టాలు తెలిసిన పార్టీ బీఆర్‌ఎస్సే కాబట్టి రైతు బంధు, రుణమాఫీ వంటి పథకాలు తీసుకొచ్చిందన్నారు. అభివృద్ధి పనులు, ప్రజలకు ఇచ్చిన హామీలను బుట్టదాఖలు చేయడం, ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం బీజేపీ, కాంగ్రెస్‌లకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. బడుగు, బలహీన, నిరుపేద వర్గాలకు అన్ని విధాలా అండగా నిలిచే ప్రభుత్వం ఒక్క బీఆర్‌ఎస్సేనని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం, అరీఫ్, అంజయ్య, సత్యం, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య పేర్కొన్నారు. హిమాయత్‌నగర్, కాశీంబౌలి, అమ్డాపూర్, నదీమ్‌నగర్, ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటాపూర్ మహేందర్‌రెడ్డి నిర్వహించారు. కాలె యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కేసిఆర్‌తోనే సాధ్యమన్నారు. మూడోసారి కాలె యాదయ్యను గెలిపించాలని ఆయన కోరారు. శ్రీహరియాదవ్, మాల యాదయ్య, షాబాద్ గిరి, మధు, శ్యామ్‌రావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మొయినాబాద్: ఎలుకగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సర్పంచ్ ఆలూరి కుమార్, బీఆర్‌ఎస్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఆలూరి రమేశ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆదివారం ఎమ్మెల్యే యాదయ్య మైనార్టీ నాయకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో రియాజ్, ఖాజా, అలీం, ఖాదర్, వాజీద్, ఇంతి యాజ్, సమద్, సోఫియాన్, అజీజ్, లతీఫ్, మతీన్, ముస్తాక్, హమీద్, రహమత్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

గణితంలో నైపుణ్యం అవసరం

శంషాబాద్ : గణితంలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యదర్శి డీ. ఆర్ గార్గ్ సూచించారు. సిప్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అబాకస్ పోటీలను పట్టణంలోని క్లాసిక్ త్రీ కన్వెన్షన్‌లో నిర్వహించారు. మానవ పురోగతిలో గణితం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో గణితమే ప్రధానమైందన్నారు. 23 రాష్ట్రాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.



అబాకస్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నేత్రదానంతో మరొకరికి చూపు

చేవెళ్ల: నేత్రదానంతో కంటి చూపు తెప్పించొచ్చని నేత్రదానం చేసిన వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇక్కారెడ్డిగూడ గ్రామంలో చనిపోయిన ఎం రాంచంద్రయ్య(75) నేత్రాలను ఎల్వీ కంటి ఆసుపత్రి వారు ఒప్పందం ప్రకారం తీసుకున్నారు. దీంతో గ్రామంలో మొత్తం 14 మంది నేత్రాలను దానం చేశారని గ్రామ యువకులు తెలిపారు. చేవెళ్ల మండలంలోని చనువెళ్లి అనుబంధ గ్రామమైన ఇక్కారెడ్డిగూడలో 2015లో నేత్రదానం చేస్తామని కొందరు గ్రామస్తులు ఐ డొనేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. వారి తరఫున చనిపోయిన అనంతరం వారి కుటుంబ సభ్యులు నేత్ర దానం చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామానికి చెందిన రాంచంద్రయ్య గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. దీంతో అతని కుమారులు బుచ్చయ్య, శ్రీనివాస్‌లు ఎల్వీ కంటి ఆసుపత్రి వారికి సమాచారం చేరవేశారు. వారు అక్కడికి చేరుకుని మృతుడి నేత్రాలను సేకరించారు.



నేత్రాలను సేకరిస్తున్న వైద్యుడు

ఓటర్లను ఆకర్షించేందుకు నేతల తంటాలు



కాళ్లు మొక్కుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న బీజేపీ నేత బుచ్చిరెడ్డి

రాజేంద్రనగర్: పోలింగ్ తేదీ గడువు దగ్గర పడుతుండటంతో పోటీలో ఉన్న అభ్యర్థులతో పాటు వారి కుటుంబసభ్యులు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఓటర్లను తమ వైపు ఆకర్షించేందుకు నానా తంటాలు పడుతున్నారు. రాజేంద్రనగర్‌లో బీజేపీ, మజ్లిస్, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రధాన పార్టీలతో పాటు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రతిరోజు ఆయా ప్రాంతాల్లో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రచారానికి గడువు ముగుస్తుండటంతో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచారంలో బిజీగా కనిపిస్తున్నారు. అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ప్రతి అవకాశాన్ని వినియోగించుకునేందుకు తహతహలాడుతున్నారు. తమ పార్టీకి ఓటువేయాలని కాళ్లు మొక్కుతూ వారి ఆశీర్వాదాన్ని పొందుతున్నారు. కొందరు తమకే ఓటు వేయాలంటూ.. నాయనా బయనాతో ఒప్పిస్తున్నారు. కుల సంఘాలు, యువకులు, కాలనీ, బస్తీ, అపార్ట్‌మెంట్ సంక్షేమ సంఘాల సభ్యులకు వన భోజనాలు, విందులు ఇస్తూ ఆకర్షిస్తున్నారు. మైలార్‌దేవ్‌పల్లిలో బీజేపీ నాయకులు బుచ్చిరెడ్డి ఏకంగా ఓటర్ల కాళ్లు మొక్కుతూ ప్రచారం చేశారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

షాద్‌నగర్: పట్టణంలో లక్ష్మీనర్సింహ్మా కాలనీలోని శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో ఆదివారం నెల్లూరుకు చెందిన వేమన చెంచు మురళి అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోలెపు చంద్రశేఖర్, బసప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మంజు శ్రీ రాఘవేందర్, రేటికల్ నందీశ్వర్, భద్రప్ప, జగదీశ్, ప్రవీణ్ కుమార్, జైహింద్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, కోటిలింగం, రాఘవేందర్, రాజీవ్, తిరుమలరావు, పాండు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



శివమారుతీ దేవాలయంలో అన్నదానంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

స్వదేశీ వస్తువుల వినియోగంతో ఆర్థిక పురోభివృద్ధి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత పురోగమిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్వహించిన మన్ కీ బాత్ 107 ఎపిసోడ్‌ను బీజేపీ నేతలు షాద్‌నగర్ పట్టణంలోని 239వ బూత్‌లో టీవీలో వీక్షించారు. అనంతరం శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజం కోసం, దేశాభివృద్ధి కోసం పని చేస్తున్నటువంటి వారిని మన్‌కీబాత్ కార్యక్రమం ద్వారా ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలకు పరిచయం చేశారు. సమాజం కోసం పని చేయాలనే తపన ప్రేరణను ప్రధాని కలిగించడం అభినందనీయమన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానంగా స్వదేశీ వస్తువులను వాడాలని, స్వదేశీ విధానాలను అలవర్చుకోవాలని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, రాజు, చెట్ల వెంకటేశ్, సాయికుమార్, యాదగిరి, ధన్‌రాజ్, నాని, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.



మన్‌కీ బాత్‌ను టీవీలో వీక్షిస్తున్న బీజేపీ నేతలు

సంప్రదాయానికి ప్రతీక వన భోజనాలు

రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షురాలు మంజుల

మొయినాబాద్‌రూరల్: కార్తీకమాసంలో వనభోజనాలు చేయడం సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకలని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షురాలు మంజులరవియాదవ్ అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ సమీపంలో గల మాజీ ఎంపీపీ అనిత వ్యవసాయక్షేత్రంలో పద్మావతి కాలనీ వాసులు వనభోజనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంజులరవియాదవ్ పాల్గొని ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి దీపారాధన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్తీకమాసంలో భార్యాభర్తలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నెల రోజుల పాటు దీపారాధనతో పూజలు నిర్వహిస్తారని తెలిపారు. కార్తీకమాసం అంటేనే దీపారాధన అని అర్థం. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ వార్డు సభ్యులు మాల యాదయ్య, విశ్వకర్మ మండల అధ్యక్షుడు సంతోశ్‌కుమార్, బాత్కు రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



కార్తీకమాస పూజలో మంజుల

భారత రాజ్యాంగం గొప్పది

అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేశ్

చేవెళ్ల: భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని దీనిని మనమంతా గౌరవించి ఆచరించాలని అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేశ్, జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్‌లు అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం అలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ పరిస్థితులను గుర్తించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అనేక పోరాటల, త్యాగాలు చేసి ఈ గొప్ప రాజ్యాంగాన్ని రచించారన్నారు. దేశంలోని పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీన్, వినోద్, శ్రీనివాస్, కావలి గణేశ్, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: నివాళులర్పిస్తున్న అలిండియా అంబేద్కర్ యువజన సంఘం

కొందుర్గులో..

కొందుర్గు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకోసం కృషిచేద్దామని దేపల్లి నర్సింలు అన్నారు. ఆదివారం తూంపల్లి గ్రామంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రవీందర్, రాజు, శ్రీకాంత్, యాదయ్య, శివ, గౌతమ్, గణేశ్, రమేశ్, సతీశ్, భరత్ పాల్గొన్నారు.



కొందుర్గు: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మన రాజ్యాంగం ఇతర దేశాలకు దిక్సూచి

తుర్కయంజాల్: భారత రాజ్యాంగం ప్రపంచంలోని మిగతా దేశాలకు దిక్సూచి లాంటిదని బీజేపీ సీనియర్ నాయకులు కొంద్రు పురుషోత్తం, బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు మల్లెల ఉపేందర్‌లు అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో నరేష్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

తలకొండపల్లి: ప్రజలకు భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను టీఎస్‌ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ తెలియజేశారు. ఆదివారం మండలంలోని లింగరావుపల్లిలో ఆయన మాట్లాడారు. అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు అనే సిద్ధాంతంతో మన దేశ రాజ్యాంగం రూపుదిద్దుకుందన్నారు. రాజ్యాంగం అమలు రాజకీయ పార్టీల ప్రథమ కర్తవ్యమని సూచించారు.

సేవకుడిని గెలిపిద్దాం

టీవీ యాంకర్ కొమురక్క

నందిగామ: నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛందంగా తన ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన సేవకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీవీ యాంకర్ కొమురక్క పేర్కొన్నారు. తాటిగడ్డ తండా, ధన్‌సింగ్ తండా, కోల్‌బాయి తండా, బండకుంట తండాలో విష్ణువర్ధన్ రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీవీ యాంకర్ కొమురక్క హాజరై మాట్లాడుతూ సింహం గుర్తుకు ఓటు వేసి విష్ణువర్ధన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు.



బండకుంట తండాలో విష్ణువర్ధన్ రెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళ